www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 10 నవంబర్ 2023

ఎట్టకేలకు వలకు చిక్కిన మొసలి

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం ప్రధాన పంట కాలువలో నెల రోజులుగా ప్రజలకు, అధికారులకు నిద్రలేకుండా చేసిన మొసలి ఎట్టకేలకు వలకు చిక్కింది. విశాఖపట్నం నుంచి వచ్చిన అటవీ శాఖ రెస్క్యూ టీమ్ గురువారం సమనస సమీపంలో కాలువ నుంచి మొసలిని వలలతో బంధించి బయటకు తీశారు. దీనితో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. మొసలిని మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో వదిలేస్తామని అటవీశాఖ అధికారులు తెలిపారు.

అటవీ శాఖ సిబ్బంది వలకు చిక్కిన మొసలి

అడుగుకో మడుగు...

- అధ్వాన్నంగా మడికి రోడ్డు
- ప్రయాణికుల అవస్థలు

మడుగులను తలపిస్తోన్న మడికి ప్రధాన స్కూల్ వద్ద రోడ్డు

ప్రజాశక్తి-ఆలమూరు

ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడొస్తుందో... దశాబ్దాల నరకయాతన తీరేదెన్నడో... అంటూ వాహనచోదకులు నిత్య ప్రయాణంలో ఆవేదన చెందని రోజు లేదు. అదే ఈ ఫోటోల్లో కనిపిస్తున్న రోడ్డును చూశారా...! ఎటు చూసినా గోతులు పడి వాహనదారులకు భయానక వాతావరణం కలిగిస్తోంది... చిన్న వర్షానికే మడుగులను తలపిస్తూ అడుగు వేయలేని పరిస్థితి... దశాబ్ద కాలంగా ఈ రహదారి ఇలానే ఉండటంతో ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు.

కోనసీమ జిల్లా ఆలమూరు మండలం మడికి మేజర్ పంచాయతీకి సంబంధించిన ప్రధాన రహదారి నుంచి తూర్పు గోదావరి జిల్లా కడియం మండలం వీరవరం వెళ్లే మార్గమిది. ఈ ప్రధాన రహదారితో పాటుగా మడికి రావిచెట్టు దగ్గర నుంచి చిలకలపాడు మీదుగా గాంధీనగరం వెళ్లే రహదారి ఉన్నాయి. ఇవి మడికి మేజర్ పంచాయతీకి అత్యంత ప్రధానమైనవిగా ఉన్నాయి. మండలానికి చివరగా ఉండే ఈ గ్రామంలో అత్యధికంగా సామాన్య కుటుంబీకులు నివసిస్తున్నారు. ప్రజా ప్రతినిధులకు ఓట్ల సమయంలో తప్ప, ఇతర సమయంలో గుర్తుకు రాదనడానికి ఎందరు పాలకులు మారినా గ్రామాభివృద్ధికి పట్టించుకున్న నాథుడే కరువు అవడానికి నిదర్శనం. ముఖ్యంగా మడికికి అత్యంత ప్రాధాన్యత ఉన్న ఈ రోడ్డు నాలుగు లైన్ల ఎన్‌హెచ్ 216 ఎ వద్ద మొదలై వీరవరం వద్ద ఆర్ అండ్ బి రహదారిని కలుస్తోంది. మడికి ప్రధాన ఎంపిపి పాఠశాల, చిలకలపాడు ఎంపిపి పాఠశాలలు ఈ మార్గాల్లోనే ఉన్నాయి. ఈ రహదారి పొడవు సుమారు మూడున్నర కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. ఈ రహదారిలో విద్యార్థులు రాకపోకలు సాగిస్తూ పలుమార్లు జారి పడి గాయాలు పాలైన సంఘటనలు ఉన్నాయి. రెండు కిలోమీటర్ల మేర ఉన్న చిలకలపాడు ప్రధానమైన రహదారిగాను ఉంది. గతంలో జిల్లా పరిషత్ పరిధిలో ఈ రహదారి అభివృద్ధికి నోచుకునేది. ప్రస్తుతం ఏ పరిధిలో ఉందో అగమ్యగోచరంగా ఉన్న ఈ ఐదున్నర కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ఈ రహదారులపై ప్రయాణం అంటే వాహనదారులు హడలెత్తిపోతూ దూరమైన వేరే మార్గాలను ఎంచుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు చోద్యం చూస్తూ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. గత ప్రభుత్వ హయాం చివర్లో ఈ రోడ్డు నిర్మాణానికి హడావిడి చేసి రూ.72 లక్షలు మంజూరు చేశారు. అప్పటి శాసనమండలి ఉపాధ్యక్షుడు రెడ్డి సుబ్రహ్మణ్యం శిలాఫలకం కూడా ఆవిష్కరించారు. ఇంతలో ఎన్నికల కోడ్ రావడంతో కాంట్రాక్టర్లు బిల్లులు మంజూరు కావని భావించి పనులు ప్రారంభించలేదు. అప్పటి నుండి ఇప్పటి వరకు ప్రజా ప్రతినిధులు, అధికారులు ఎవరు పట్టించుకోకపోవడంతో పనులు ఏమాత్రం మొదలు కాలేదు. కంటి తుడుపు చర్యలుగా భావించే విధంగా అప్పుడప్పుడు పంచాయతీ వారు తాత్కాలికంగా గ్రావెల్‌తో గోతులు పూడ్చినప్పటికీ వర్షం వచ్చి యథావిధిగా మారుతుంది. ఇదే అదనుగా రైతుల భూమిని కొందరు స్వార్థపరులు రోడ్డు ఇరువైపులా పలు ఆక్రమణలకు పాల్పడడంతో మార్గం కుచించుకుపోతోంది. ఇంత జరుగుతున్నా పాలన యంత్రాంగం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇకనైనా స్థానిక పెద్దలు పార్టీలకు అతీతంగా వ్యవహరించి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని, పటిష్టమైన రోడ్లను నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

చిలకలపాడు ఎంపిపి స్కూల్ వద్ద రోడ్డు దుస్థితి

పటిష్టమైన రోడ్ల నిర్మాణం చేపట్టాలి

దీర్ఘకాలికంగా ప్రజల సమస్యగా ఉన్న ఈ మార్గం అభివృద్ధికి నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు స్పందించి, పరిశీలించి, తగు చర్యలు తీసుకోవాలి. చేపట్టే నిర్మాణం శాశ్వత ప్రాతిపదికన పటిష్టమైన సిసి రోడ్ల నిర్మాణాలు జరగాలి. ప్రధాన రహదారికి సరైన డ్రైనేజ్ లేకపోవడంతో రోడ్లు తొందరగా పాడైపోతున్నాయి. దీనిపైన యంత్రాంగం ప్రత్యేకమైన దృష్టి సారించాలి.

- పడమటి రాంబాబు, మడికి, ఆలమూరు మండలం.

రహదారిని అభివృద్ధి చేయాలి

స్థానిక జాతీయ రహదారి నుండి వీరవరం వెళ్లే రోడ్డు నిర్మాణం చేపట్టాలి. కడియం వెళ్లటానికి అనువైన మార్గం ఉంది. ఇప్పుడు ఈ మార్గం ద్వారా వెళ్లే ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమే. వెంటనే అధికారులు, నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి నిధులు మంజూరు చేసి వేగవంతంగా రోడ్డు నిర్మాణం చేపట్టాలి.

- ఉండ్రాజావు చిన్న, మడికి.

అన్ని పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

ఇప్పటికే అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించామని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ తెలిపారు. రామచంద్రపురం మండల పరిషత్ కార్యాలయం వద్ద గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రాలకు వంట పాత్రలు, లైబ్రరీ పుస్తకాలు, టాయిలెట్ పరికరాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చడం పిల్లలకు మరింత పోషకాహారం అందించేందుకు కొత్త వంట పాత్రలను పంపిణీ చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు చక్కటి వాతావరణంలో చదువుకునే విధంగా వారికి కావలసిన పుస్తకాలు అందిస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో ఉన్న మరుగుదొడ్లను మెరుగుపరిచే విధంగా టాయిలెట్ పరికరాలు అందిస్తున్నామన్నారు. మొత్తం 84 పాఠశాలకు రూ.8 లక్షల వంట పాత్రలు, రూ.3 లక్షల విలువైన పుస్తకాలు, రూ.2 లక్షల టాయిలెట్ పరికరాలు ఆయా పాఠశాలలకు పంపిణీ చేస్తున్నామని వివరించారు. ఎంపిపి అంబటి భవాని మాట్లాడుతూ అంగన్వాడీల్లో పని చేస్తున్న భోజనం తయారు చేసే ఆయాలు మరింత రుచిగా ఆహారం తయారు చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం పురపాలక సంఘం చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, వైస్ ఎంపిపి నరాల రాజ్యలక్ష్మి, ఎంపిడిఒ కీర్తి స్పందన, డిప్యూటీ డిఇఒ ఫణి, ఎంఇఒలు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సామాగ్రి పంపిణీ చేస్తున్న మంత్రి వేణు గోపాలకృష్ణ

పాలనా అంశాలపై సిఎస్ సమీక్ష

ప్రజాశక్తి-అమలాపురం

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్.జవహర్ రెడ్డి అమరావతి నుంచి గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలైన గ్రామ వార్డు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌ల భవన నిర్మాణాల పురోగతి ఇప్పటివరకు అప్పగించిన భవనాలు, నరేగా ద్వారా పని దినాలు కల్పన ఉపాధి అవకాశాలు కల్పన సరాసరి పని దినాలు సరాసరి వేతనం చెల్లింపు, వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్షా రి సర్వే తదితర పాలనా అంశాల పురోగతిపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, 2023-24 రబీ సీజన్ కార్యాచరణ ప్రణాళికను వ్యవసాయ జలవనరుల శాఖ సలహా మండళ్ల నిర్ణయాలు సాగునీటి లభ్యతను పరి గణనలోకి తీసుకొని రూపొందించా లన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలను నిర్మాణాలను వేగవంతం చేసి అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉపాధి హామీ అనుసంధానంతో పనిని కోరుకుంటున్న వేతన జీవులకు సెల్పులలో పనులు కేటాయించి కనీస వేతనాలు చెల్లింపుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. రీ సర్వేకు సంబంధించి అన్ని ప్రక్రియలూ సమాంతరంగా చేపడుతూ నిర్దేశిత లక్ష్యాలు చేరుకుని భవిష్యత్తులో భూ వివాదాలకు చెక్ పెట్టే విధంగా రెవెన్యూ రికార్డులను స్వచ్ఛీకరించాలని ఆయన ఆదేశించారు. కుల గణనను అత్యంత పారదర్శకంగా చేపట్టాలని, ముందుగా ఐదు సచివాలయాల పరిధిలో పైలెట్‌గా చేపట్టాలని సూచించారు. జగనన్న పాల వెల్లువ కార్యక్రమం సమర్థవంతంగా అమలు చేస్తూ పాడి రైతులకు పాల సేకరణ ద్వారా కనీస గిట్టుబాటు ధరలు కల్పించి పాడి రంగాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకుని వెళ్లాలని సూచించారు. ధాన్యం సేకరణకు గోనెసంచులు అందుబాటులో ఉంచాలని, వ్యవసాయ ఉత్పత్తులు నిల్వలు చేసేందుకు వీలుగా చేపట్టిన బహుళార్థ ప్రయోజనాల సౌకర్య గోదాములు నిర్మాణాలను పూర్తి చేసి రైతులకు ఆ యొక్క వసతులను అందు బాటులో తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్, డిఆర్ఒ సిహెచ్.సత్తిబాబు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ హిమాన్షుశుక్లా, జెసి నుపూర్

పరిహారాలపై కమిటీ

ప్రజాశక్తి-అమలాపురం

కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ రోడ్డు ప్రమాదాల్లో మరణించిన, గాయపడిన వారికి నష్టపరిహారాలు అందించేందుకు జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన కమిటీని నియమించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించిందని కలెక్టర్ హిమాన్షు శుక్లా గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రోడ్డు మార్గంలో వివిధ రకాల కారణాల వల్ల చనిపోయిన, గాయపడిన వారికి నష్టపరిహారాలు అందించేందుకు వీలుగా కమిటీని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కలెక్టర్ చైర్మన్‌గా విచారణ అధికారులుగా ఆర్‌డిఒ, జిల్లా ఎస్‌పి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, రవాణాశాఖాధికారి, ఒక స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ చెందిన వారు సభ్యులుగా ఉంటారన్నారు. మూడు నెలలకు ఒకసారి సమావేశమై జిల్లాలో వివిధ చోట్ల జరిగిన రోడ్ల ప్రమాదాలపై విచారణ చేసి జిల్లా కలెక్టర్ ఆమోదంతో చనిపోయిన వారికి రూ.రెండు లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేలు అందిస్తారన్నారు.

14 నుంచి సహకార వారోత్సవాలు

ప్రజాశక్తి-అమలాపురం

ఈ నెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు వారం రోజుల పాటు సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా సహకార అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో సహకార వారోత్సవాల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14న సహకార సంఘాల్లో ఇటీవల పరిణామాలు, 15న పరపతేతర సహకార సంఘాలు ఆర్థిక చేయూత పునర్జీవం, 16న సహకార సంస్థల డిజిటలైజేషన్, 17న అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో సహకార సంస్థల ద్వారా వ్యాపారం సరళతరం చేయడం, 18న పబ్లిక్ ప్రైవేట్ సహకార భాగస్వామ్యం బలోపేతం చేయడం, 19న మహిళలు యువత బలహీన వర్గాల సహకార సంఘాలు, 20వ తేదీన సహకార విద్య శిక్షణ పునర్నిర్మాణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

ఆరోగ్య సురక్ష సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వైద్య శిబిరాల్లో వైద్యులు మంచి ప్రణాళికతో ప్రజలకు వైద్య సేవలందించి ప్రజాభిమానాన్ని చూరగొన్నారని కలెక్టర్ హిమాన్షు శుక్లా అభినందించారు. గురువారం కలెక్టరేట్‌లో వైద్య శిబిరాలు విజయవంతంగా నిర్వహించినందుకు పలువురు అధికారులను కలెక్టర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషిని బతికించగల శక్తి ఒక వైద్యులకు మాత్రమే ఉందని, తద్వారా వైద్య వృత్తికే వన్నె తెచ్చే విధంగా కీర్తి ప్రతిష్టలు సంపాదించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, తహశీల్దారులు, ఎంపిడిఒలు, గ్రామ సచివాలయ నోడల్ అధికారులు ఐఎంఎ స్పెషలిస్ట్ వైద్యులు సమన్వయంతో చక్కటి ప్లానింగ్‌తో వైద్య శిబిరాలను విజయవంతం చేయడం హర్షణీయమన్నారు. గ్రామ వార్డు సచివాలయ నోడల్ అధికారి వైద్య శిబిరాలు నిర్వహణలో వెన్నెముకగా వ్యవహరించి ఎక్కడ ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చక్కటి సమన్వయంతో సేవ లందించారన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం.దుర్గారావు దొర, అదనపు డిఎంహెచ్ఒ సిహెచ్‌వి.భరతలక్ష్మి ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుమలత. వైయస్సార్ కంటి వెలుగు ప్రోగ్రాం అధికారి హేమలత, సచివాలయ నోడల్ అధికారి కె.భీమేశ్వర రావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం

ప్రజాశక్తి-మండపేట

ఎపి సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని 2వ వార్డు కౌన్సిలర్ చిట్టూరి సతీష్ పేర్కొన్నారు. మండపేట ఆర్‌సిఎం చర్చి ఆవరణలో గురువారం నిర్వహించిన కుట్టు శిక్షణా కేంద్రం ప్రారంభంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎపి సాంఘిక సేవా సంస్థ (ఎపిఎస్ఎస్ఎస్) 47 ఏళ్లుగా తెలంగాణ, ఎపి రాష్ట్రాల్లో మహిళా సాధికారత కోసం విశేష కృషి చేస్తోంది. ఈ నేపథ్యంలో సంస్థ చైర్మన్ ఏలూరు పీఠాధిపతి బిషప్ జయరావ్ పొలిమేర, విశాఖపట్నం ఆర్చి బిషప్ మల్లవరపు ప్రకాష్ ఆశీస్సులతో మండపేట, ఏడిదలో రెండు కుట్టు శిక్షణ కేంద్రాలను గురువారం ప్రాంభించారు. ఈ కార్యక్రమంలో శివం సుధాకర్, ఆర్‌సిఎం చర్చి ఫాదర్ రత్నాకర్, జంపా రాంబాబు, మట్టా ఆదినారాయణ, సిర్రా జోజిబాబు, కరస్పాండెంట్ సిస్టర్ షీబా, ప్రిన్సిపల్ సిస్టర్ జులియట్, వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ సుబ్రంజలి పలువురు స్థానికులు పాల్గొన్నారు.

పలుచోట్ల మళ్లీ జగనే ఎందుకంటే

సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సిఎం వైఎస్.జగన్ మళ్లీ రావాలంటూ వైసిపి గురువారం పలు చోట్ల 'మళ్లీ జగనే ఎందుకంటే' కార్యక్రమం చేపట్టారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

రామచంద్రపురం హసన్‌బాద గ్రామానికి అందిన సంక్షేమ పథకాలపై ఏర్పాటు చేసిన బోర్డ్‌ను ఎంపిపి అంబటి భవాని ఆవిష్కరించారు. గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి మేర్నేడి వెంకటేశ్వరరావు, వాసంశెట్టి శ్యామ్, ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, ఎంపిడిఒ కీర్తి స్పందన, ఇఒపిఆర్‌డి ఎన్.సెలట్‌రాజు, సెక్రటరీ వలివేటి సుబ్రహ్మణ్యం, విఆర్ఒ సూర్యకుమారి పాల్గొన్నారు. **కాట్రేనికోన** మండలం శివారు పోర, నడవపల్లి, పల్లిపాలెంలో ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్‌కు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏడిద చక్రపాణిరావు, ఎంపిపి పాలేపు లక్ష్మీధర్మారావు, జెడ్‌పిటిసి నేల కిషోర్ కుమార్, మండల అధ్యక్షుడు నల్లా నరసింహ మూర్తి, జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు మండల అర్‌బికె చైర్మన్ నాతి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశి హనుమంతరావు, వైస్ ఎంపిపి సానబోయిన నాగేశ్వరరావు, సర్పంచులు మల్లాడి బాబ్జి, నాతి అలివేణి, వంక ఏడుకొండలు, దొమ్మేటి పల్లవి, నాయకులు దాసరి కాసుబాబు పాల్గొన్నారు. **ఆలమూరు** మడికి పంచాయతీ వద్ద వైసిపి మండల కన్వీనర్, చెముడులంక సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, జెడ్‌పిటిసి తోరాటి సీతామహాలక్ష్మి రాంబాబు, సర్పంచ్ ఉండ్రాజపు లక్ష్మి మౌనిక చిన్న, ఉప సర్పంచ్ పడమటి సుజాత, పడమటి రాంబాబు, మల్లిమొగ్గల చిన్న పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** సచివాలయంలో మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు డాక్టర్ శ్రీకాంత్ సంక్షేమ అభివృద్ధి, పథకాల బోర్డును ఆవిష్కరించారు. జెడ్‌పిటిసి గెడ్డం సంపదరావు, కడిమి చిన్నవరాజు, వైసిపి మండల అధ్యక్షుడు బద్రి బాబ్జి, చీకట్ల కిషోర్, కొటుం లోవరాజు, పెయ్యల రమణ, చిక్కం బాలయ్య, ఓగూరి విజయకుమార్, యనమదల పల్లంరాజు, ఎంపిడిఒ, కెవి.ప్రసాద్, ఇఒపిఆర్‌డి కెఎస్.గౌరీకుమారి పాల్గొన్నారు. **మండపేట** మండలం కేశవరంలో సర్పంచ్ పెదపాటి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిపి ఉండమట్ల వాసు, ఆర్‌బికెల చైర్మన్ అన్నందేవుల చంద్రరావు, ఎపిటిసి అన్నందేవుల కృష్ణ వైసిపి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కొప్పిరెడ్డి ప్రసాద్, బందెల సాయిరామ్, అల్లంపల్లి కిశోర్, గండిమేను గోవింద్, ఉండమట్ల హరి, పలుకూరి వెంకన్నబాబు, విన్నకోట ప్రసాద్, ఉండమట్ల వీరేంద్ర, చంద్రమళ్ల యేసయ్య, సలాది శివ, ఉండమట్ల నారాయుడు, కూసు అబ్బు, ముక్కపాటి పనస, రాయపాటి సత్యనారాయణ, పురంశెట్టి శ్రీను, కూసు అమ్మన్న, నున్న రాంబాబు, ఎలుగుబంటి సుబ్బారావు, రాంబాబు, అరవ సూరిబాబు, చంద్రమళ్ల పోతురాజు పాల్గొన్నారు. **మామిడికుదురు** వైసిపి జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు సూరిశెట్టి బాబీ మగటపల్లి పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. సర్పంచ్ సూరిశెట్టి లక్ష్మీ చంటిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ రాపాక వరప్రసాద్ తనయుడు వెంకటరామ్ అభివృద్ధి బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భూపతిరాజు సత్తిబాబురాజు, జెడ్‌పిటిసి కె.అంజిబాబు, ఎఎంసి చైర్మన్ గుబ్బల రోజా రమణి, బొలిశెట్టి భగవాన్ పాల్గొన్నారు. **ఆత్రేయపురం** మెర్లపాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో జెడ్‌పిటిసి బోనం సాయిబాబా, ఆప్కా చైర్మన్ కప్పల శ్రీధర్, ఎంపిడిఓ నాతి బుజ్జి, ఎఒపిఆర్‌డి శ్రీనివాసరావు మాట్లాడారు. వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కనుమూరు శ్రీనివాసరాజు, ముదునూరి రామరాజు, జంపన సుబ్బరాజు, త్రిమూర్తులు, గంటి నాగేశ్వరరావు, నార్కెడిమిల్లి సర్పంచ్ పాలా నాగేశ్వరరావు, కొల్లి శామ్‌సన్, పంచాయితీ కార్యదర్శి, వై.విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మామిడికుదురులో..



రామచంద్రపురంలో..

కార్టూ'నిజం'

మనం బిజెపికి తాకట్టు పెడుతున్నాం కద్సార్.!!

ఆలోచనలకు పదును పెట్టాలి

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

విద్యార్థుల్లో సృజనాత్మకంగా ఉండే శాస్త్రీయమైన ఆలోచనలకు పదును పెట్టినప్పుడు అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చునని డిఇఒ ఎం.కమల కుమారి పేర్కొన్నారు. గురువారం సమనసలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ఉత్సాహంగా సాగింది. జిల్లా సైన్స్ అధికారి జివిఎస్.సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ శాస్త్రవేత్త కెఎస్ఎన్.రావు, డిఇఒ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఇఒ కమల కుమారి మాట్లాడుతూ జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి నమోదు చేసుకున్న 205 ప్రాజెక్టుల నుంచి 105 ప్రాజెక్టులను జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్టు చెప్పారు. వినూత్నమైన ఆలోచనలతో సమాజానికి ఉపయోగపడే విధంగా అనేక రకాల సామాజిక పర్యావరణ సమస్యలకు చక్కటి పరిష్కారాలను ప్రాజెక్టుల రూపంలో విద్యార్థులు ప్రదర్శించారన్నారు. మాజీ శాస్త్రవేత్త కెఎస్ఎన్.రావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి శాస్త్రవేత్తలుగా మారడానికి చక్కటి అవకాశాలు ఇస్తుందని, జిల్లా నుంచి అనేక ప్రాజెక్టులు జాతీయస్థాయిలో కూడా మంచి విజయాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సమగ్ర శిక్ష కమ్యూనిటీ మొబలైజేషన్ ఆఫీసర్ బివివి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జిల్లా స్థాయిలో అనేక ప్రాజెక్టులు ఇటీవల జాతీయస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణమని, అదే ఒరవడిని కొనసాగించాలని తెలిపారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ ఎన్.మనోవిహార్ మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ చేసే వినూత్న ఆలోచనలతో కూడిన వైజ్ఞానిక కార్యక్రమాలకు తమ తోడ్పాటు ఎప్పుడూ ఉంటుందని తెలియజేశారు. జిల్లా సైన్స్ అధికారి జివిఎస్.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ నెల 29, 30 తేదీల్లో విజయవాడ కెఎల్.యూనివర్సిటీలో నిర్వహించే రాష్ట్రస్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్‌కు జిల్లా నుంచి ఏడు ప్రాజెక్టులు ఎంపిక చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఎఫ్ఎఒ ప్రవీణ్, వెంకటేశ్వరరావు, బళ్ల ఆదినారాయణ, బ్రహ్మానందం పాల్గొన్నారు.

బహుమతులు గెలుచుకున్న విద్యార్థులతో అధికారులు

అశ్వ వాహనంపై వెంకన్న

ఆత్రేయపురం : వాడపల్లి వెంకటేశ్వర స్వామి 11వ వార్షిక బ్రహ్మోత్సవాలు 8వ రోజు గురువారం వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామివారికి తిరుప్పావడ సేవ చేశారు. ఆలయ ఇఒ ముదునూరి సత్యనారాయణ రాజు హైమ పార్వతి దంపతులు. ధర్మకర్త శనగల సత్యనారాయణ వెంకాయమ్మ దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అశ్వ వాహనంపై. వెంకటేశ్వర స్వామి ఆలయ తిరుమాడ వీధుల్లో విహరించారు. చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, కార్యక్రమం పాల్గొన్నారు.

క్యాట్ ఒలింపియాడ్‌లో శ్రీచైతన్య సత్తా

రాజోలు : ఇటీవల జరిగిన క్యాట్ ఒలింపియాడ్ పరీక్షల్లో శ్రీచై తన్య రాజోలు బ్రాంచ్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. 58 మంది విద్యార్థులు 2వ దశ పోటీ పరీక్షలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ ఎన్.శశి తెలిపారు.మాథ్స్‌లో 31, ఫిజిక్స్‌లో 12, కెమిస్ట్రీలో 15, మంది విద్యార్థులు 2వ దశకు ఎంపికయ్యారని తెలిపారు. తమ విద్యార్థులు ఇటువంటి ఒలింపియాడ్ పోటీ పరీక్షలలో ముందంజలో ఉంటారని ఎజిఎం పార్థ సారథి, ఆర్ఐ రాజ్‌కుమార్ తెలిపారు. శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను వారు అభినందించారు.

దళిత సంక్షేమ పథకాలను కొనసాగించాలి

ఉప్పలగుప్తం : వైసిపి ప్రభుత్వంలో నిలుపుదల చేసిన దళితుల 27 సంక్షేమ పథకాలను సిఎం జగన్ కొనసాగించాలని ఆర్‌పిఐ జాతీయ కార్యదర్శి డిబి.లోక్ డిమాండ్ చేశారు. గొల్లవిల్లిలో గురువారం ఆర్‌పిఐ కార్యకర్తల సమావేశాన్ని లోక్ నిర్వహించారు. జగన్ పాలనలో దళితుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని రాష్ట్ర ప్రజలను బిచ్చగాళ్లుగా మార్చిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. ప్రభుత్వం దళితులకు మంజూరు చేసిన ఇళ్ల స్థలాల్లో ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. టిడిపి జనసేనతో చేతులు కలిపి ఆ పార్టీ ఉనికిని పోగొట్టుకుందని జనసేన పార్టీకి నిర్దిష్టమైన సిద్ధాంతాలు లేవని లోక్ విమర్శించారు. రానున్న ఎన్నికల్లో పెత్తందారీ పార్టీలకు సరైన బుద్ధి చెప్పే విధంగా దళిత వర్గాల్లో చైతన్యం తీసుకుని వచ్చి ఆర్‌పిఐని బలోపేతం చేస్తామని చెప్పారు.

బాడ్మింటన్‌లో మోడరన్ విద్యార్థి ప్రతిభ

రామచంద్రపురం : ఎపి సిఎం జగన్స్ ఆలిండియా బాడ్మింటన్ టోర్నమెంట్ డబల్స్‌లో మోడరన్ విద్యార్థి బోను అభిషేక్ ప్రతిభ చాటాడు. విజయవాడ వేదికగా జరిగిన ఈ టోర్నమెంట్లో మోడరన్ హైస్కూల్ విద్యార్థి అభిషేక్ అండర్-15 డబల్స్ కేటగిరీలో ద్వితీయ స్థానం సాధించి రన్నర్‌గా నిలిచాడని మోడరన్ విద్యాసంస్థల అధినేత జి.వి.రావు తెలిపారు. అకడమిక్ డైరెక్టర్ ఆర్.ఉమాదేవి మాట్లాడుతూ విజయమే లక్ష్యంగా ప్రతి టోర్నమెంట్‌లో ప్రతిభ చూపుతున్న అభిషేక్ భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అభిషేక్‌ను హెచ్.ఎం.ముత్యాల చిట్టిబాబు, ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.

నేరాలు ఘోరాలు

సారా విక్రయిస్తున్న ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలో పలుచోట్ల సారాను విక్రయిస్తున్న ఇద్దరిని గురువారం పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ సతీష్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు మండలంలోని రాంపాలెం గ్రామానికి చెందిన గారపాటి శ్రీను నాటు సారాను తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నామని, అతని నుంచి 10 లీటర్ల సారా, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గోపాలపురం పెద్దగూడెంలో సారాను విక్రయిస్తున్న కోరిపల్లి రమణను అరెస్టు చేసి, ఆమె నుంచి 10 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిని కొవ్వూరు కోర్టులో హాజరుపర్చినట్లు తెలిపారు.

వివాహిత అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి - చాగల్లు

వివాహిత అదృశ్యంపై గురువారం పోలీసులు కేసు నమోదు చేశారు. మండలం ఊనగట్లకు చెందిన కేత పాటేశ్వరరావు, దుర్గాదేవి భార్యాభర్తలు. ఎక్కువగా ఫోన్లు మాట్లాడుతూ కుమార్తెను పట్టించుకోకపోవడంతో పాటేశ్వరరావు సెప్టెంబర్ 13న భార్య దుర్గాదేవిని మందలించాడు. దీంతో ఆమె ఇంటి నుంచి వెళ్లిపోయింది. బంధువులు, చుట్టుపక్కల గ్రామాల్లో వెతికినా ఆమె ఆచూకీ దొరకలేదు. దీంతో పాటేశ్వరరావు గురువారం ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సిహెచ్‌వి.రమేష్ తెలిపారు

వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని పటవల పంచాయతీ రామన్నపాలెం గ్రామానికి చెందిన మత్స్యకారుడు అరదాడి లక్ష్మణరావు(56) చేపల వేటకు వెళ్లి మృతి చెందాడని కోరంగి పోలీసులు తెలిపారు. ఈనెల 8న లక్ష్మణరావు చేపలవేటకు వెళ్లాడు. గురువారం రామన్న పాలెం వద్ద ఆత్రేయ పాయలో ఆయన మృతదేహాన్ని గుర్తించారు. లక్ష్మణరావుకు భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. ఎఎస్ఐ సత్యనారాయణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గ్రావెల్ వాహనాల అడ్డగింత

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం వాలు తిమ్మాపురంలో గురువారం అక్రమంగా తరలిస్తున్న గ్రావెల్ వాహనాలను వైసిపి నాయకులు బచ్చల రాజు ఆధ్వర్యంలో గ్రామస్తులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు అక్రమంగా లారీలతో గ్రావెల్ తరలించుకు పోతున్నారన్నారు. అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేశారు.

సామర్లకోటలో విద్యార్థి కిడ్నాప్ కలకలం

- రూ. 4 లక్షలు డిమాండ్ చేసిన కిడ్నాపర్లు
- కాకినాడలో వదిలిపెట్టిన ఆగంతకులు

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

సామర్లకోట పట్టణంలో బాలుని కిడ్నాప్ కలకలాన్ని సృష్టించింది. బాలుడ్ని కిడ్నాప్ చేసిన అగంతకులు రూ.4లక్షలు డిమాండ్ చేశారు. పోలీసులు గాలింపు ముమ్మరం కావడంతో బాలుడ్ని కాకినాడలో వదిలి పరారయ్యారు. పోలీసులు, తల్లిదండ్రులు తెలిపిన వివారాల మేరకు బలుసుల పేటకు చెందిన తాడి రమేష్, మరియ భార్యభర్తలు. వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తున్నారు. వీరి కుమారుడు తాడి దుర్గానాని స్థానిక నీలమ్మచెరువు వద్దగల ఎన్‌టిఆర్ పాఠశాలలో 3వ తరగతి చదువుతున్నాడు. ఎప్పటిలానే గురువారం కుమారుడిని పాఠశాలకు పంపించారు. అనంతరం వారు శీలంపాకలో బంధువుల ఇంటికి శుభకార్యం నిమిత్తం వెళ్లారు. ఇదిలా ఉండగా దుర్గానాని పాఠశాల తరగతి గదిలోకి ఉదయం 11:30 గంటల ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి మాస్క్ ధరించి వచ్చాడు. దుర్గా నాని అమ్మమ్మకు ఆరోగ్యం బాలేదని, విద్యార్థిని తీసుకెళ్తున్నానని, తాను వారి బంధువునని ఉపాధ్యాయులకు నమ్మబలికాడు. విద్యార్థి సైతం అతని మాటలను నమ్మడంతో ఉపాధ్యాయులు వచ్చిన వ్యక్తి నుంచి సంతకం తీసుకొని దుర్గా నానిని అతనితో పంపించారు. అనంతరం 4 గంటల సమయంలో ఆగంతకులు విద్యార్థి తండ్రి రమేష్‌కు ఫోన్ చేసి రూ.4లక్షలు డిమాండ్ చేశారు. దీంతో శీలలంకలో ఉన్న రమేష్ తన భార్యతో కలిసి హుటాహుటిన సామర్లకోటలో ఇంటికి చేరుకున్నారు. స్థానిక కౌన్సిలర్ నేతల హరిబాబు, 7వ సచివాలయ కన్వీనర్ నేతల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వారు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. కిడ్నాపర్లు చేసిన ఫోన్ నెంబర్ ఆధారంగా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. పాఠశాల పరిసర ప్రాంతాల్లోని సిసి కెమెరాలను పరిశీలిస్తున్నారు. పాఠశాలలో ఉండగా విద్యార్థి ఎలా కిడ్నాప్ అయ్యారనే కోణంలో విచారిస్తున్నారు.

వివరాలను వెల్లడిస్తున్న డిఎస్‌పి లతాకుమారి

కాకినాడలో విద్యార్థి ప్రత్యక్షం

కిడ్నాప్‌నకు గురైన విద్యార్థి దుర్గానాని రాత్రి 7 గంటల ప్రాంతంలో కాకినాడలో ప్రత్యక్షమయ్యాడు. విద్యార్థి కిడ్నాప్‌పై మీడియా, సోషల్ మీడియాలో వార్తలు హల్‌చల్ చేయడంతో పాటూ పోలీసులు అప్రమత్తం కావడంతో కిడ్నాపర్లు విద్యార్థిని కాకినాడ జెఎన్‌టియుకె వద్ద విడిచిపెట్టారు. విద్యార్థి దుర్గానానిని సామర్లకోట మఠం సెంటర్లో దింపాలని 'ర్యాపిడో' సంస్థకు చెందిన టూవీలర్ డ్రాపింగ్‌క ఒక ద్విచక్ర వాహనాన్ని మాట్లాడి, అతనికి డబ్బులు చెల్లించి జెఎన్‌టియుకె వద్దకు పంపించారు. ర్యాపిడో సంస్థ ప్రతినిధి బాలుని మోటార్ సైకిల్ ఎక్కించుకొని మఠం సెంటర్లో కాక విద్యార్థి చిరునామాలు తెలుసుకుని బలుసుల పేటలో ఇంటికి తీసుకొచ్చి అప్పగించాడు. ఈ విషయాన్ని బాలుని తల్లిదండ్రులు స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. పెద్దాపురం డిఎస్‌పి లతాకుమారి సామర్లకోట స్టేషన్‌కు వచ్చి విద్యార్థి నుంచి వివరాలు సేకరించారు. ర్యాపిడో ప్రతినిధికి వచ్చిన ఫోన్ నెంబర్ ఆధారంగా కిడ్నాపర్లను గుర్తించే చర్యలు చేపడుతున్నట్లు డిఎస్‌పి తెలిపారు. కాకినాడలోని కోకిల రెస్టారెంట్‌లో విద్యార్థికి భోజనం తీసుకున్నట్టు తెలియడంతో కోకిల రెస్టారెంట్ వద్ద సిసి ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. కిడ్నాపర్లను గుర్తించే చర్యలు ముమ్మరం చేస్తున్నట్టు ఆమె చెప్పారు. విద్యార్థిని క్షేమంగా అప్పగించిన ర్యాపిడో సంస్థ ప్రతినిధికి, చాకచక్యంగా వ్యవహరించిన మీడియా ప్రతినిధులకు, స్థానిక ఎస్ఐ సతీష్ బృందాన్ని డిఎస్‌పి అభినందించారు. అనంతరం విద్యార్థి దురా నానిని తల్లిదండ్రులకు అప్పగించారు.

ఆటల్లో రాణిస్తే చరిత్రలో నిలుస్తాం...

- పర్యాటక శాఖ మంత్రి రోజా
- ఆదిత్యలో సౌత్ జోన్ ఇంటర్‌యూనివర్సిటీ కబడ్డీ టోర్నీ ప్రారంభం

ప్రజాశక్తి - గండేపల్లి

ఆటల్లో రాణిస్తే చరిత్రలో నిలిచిపోతామని పర్యాటక శాఖ మంత్రి ఆర్‌కె.రోజా అన్నారు. సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణంలో సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ కబడ్డీ(పురుషులు) టోర్నమెంట్-2023 గురువారం ప్రారంభమైంది. 12వ తేదీ వరకూ జరిగే ఈ టోర్నీకి ఆరు రాష్ట్రాల్లోని 113 యూనివర్సిటీలకు చెందిన 95 జట్లు హాజరయ్యాయి. జెఎన్‌టియుకె, ఆదిత్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఈ పోటీలు జరుగుతున్నాయి. పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మంత్రి ఆర్‌కె.రోజా హాజరై క్రీడాకారుల గౌరవ వందనం స్వీకరించారు. జెఎన్‌టియుకె విసి జివిఆర్.ప్రసాద్‌రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి, నన్నయ యూనివర్సిటీ విసి కె.పద్మరాజు, ఇండియన్ యూనివర్సిటీస్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ బల్జీత్ సింగ్ సెఖోన్, ఆదిత్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి, ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఇజ్జపురెడ్డి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మంత్రి రోజా మాట్లాడారు. ప్రో కబడ్డీ స్థాయిలో చేసిన ఏర్పాట్ల పట్ల ఆదిత్య యాజమాన్యాన్ని అభినందించారు.

క్రీడాకారులతో కలిసి కబడ్డీ ఆడుతున్న మంత్రి రోజా

గెలుపోటములు రెండూ మూడక్షరాలే అయినా, గెలుపు ఇచ్చే కిక్ వెరే లెవెల్ అని అన్నారు. దేశానికి ప్రాతినిథ్యం వహించే స్థాయిలో రాణించాలని క్రీడాకారులకు సూచించారు. క్రీడలకు ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందన్నారు. డిసెంబర్‌లో రాష్ట్ర మంతటా ఆడుదాం ఆంధ్రా పేరిట క్రీడాపోటీలు జరుగుతాయన్నారు. అనంతరం బెలూన్లు వదిలి పోటీలను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. స్వయంగా కబడ్డీ ఆడి అలరించారు. ద్రోణాచార్య అవార్డు గ్రహీత ప్రసాదరావు మాట్లాడుతూ దేశంలో క్రికెట్ తరువాత అత్యధిక ప్రాచుర్యం పొందిన క్రీడ కబడ్డీ అన్నారు. ఈ క్రీడ దేశీయ సంస్కృతిలో ఒక భాగం అన్నారు. ఈ క్రీడకు ప్రభుత్వం తరుపున ప్రోత్సాహం ఇవ్వాలన్నారు. హేమచంద్ర రెడ్డి మాట్లాడుతూ జెఎన్‌టియుకె, ఆదిత్య ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. అనంతరం రోజా చేతుల మీదుగా 'కబడ్డీ' పుస్తక ఆవిష్కరణ జరిగింది. ఆదిత్య యాజమాన్యం తరుపున ఎన్.శృతిరెడ్డి, డాక్టర్ ఎన్.సుగుణరెడ్డి మంతి రోజాను సన్మానించారు.

అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి-కాకినాడ

స్థానిక కొండయ్యపాలెం ఫ్లయ్ ఓవర్‌కు అనుసంధానంగా శారదాదేవి ఆలయం సమీపంలో రూ.1.95 కోట్లతో నిర్మిస్తున్న జంక్షన్ అభివృద్ధి పనులను కార్పొరేషన్ కమిషనర్ సిహెచ్.నాగనరసింహారావు గురువారం పరిశీలించారు. పనుల ప్రగతిని ఆయన అధికారులను ఆడిగి తెలుసుకున్నారు. ఈ ఫ్లయ్ ఓవర్‌ను ప్రజలకు అంకితం చేసేందుకు సిఎం జగన్ వచ్చే అవకాశం ఉన్నందున పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని ఆదేశించారు. నవంబరు నెలాఖరు నాటికి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. రూ.1.95 కోట్లతో మిలటరీ రోడ్డులోని ఫ్లయ్ ఓవర్ వద్ద రహదారి, కల్వర్టు, డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపర్చడం తదితర అభివృద్ధి పనులు చేస్తున్నట్టు కమిషనర్ చెప్పారు. ఆయన వెంట డిఇ బిహెచ్.సుబ్బారావు తదితరులు ఉన్నారు.

పనులను పరిశీలిస్తున్న కమిషనర్ నాగనరసింహారావు

యానాం వార్తలు

చింతా వెంకన్నకు అభినందర

ప్రజాశక్తి - యానాం

గోవాలో జాతీయ అథ్లెటిక్స్-2023 పోటీలకు పుదుచ్చేరి తరపున టెక్నికల్ (రిఫరీ) అఫీషియల్ గా వ్యవహరించిన శారదా ఎయిడెడ్ హైస్కూల్ పీఈటీ చింతా వెంకన్నను పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రతినిధి మల్లాడి కష్ణారావు అభినందించారు.ఈ సందర్భంగా స్కూల్లో జరిగిన కార్యక్రమంలో నగదు బహుమతిని అందజేశారు.

ఘనంగా శ్రీకృష్ణదేవరాయులు వర్ధంతి

ప్రజాశక్తి - యానాం

శ్రీకృష్ణదేవరాయలు వర్ధంతిని గురువారం సమాచార శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.స్థానిక రాజీవ్ బీచ్ మార్గంలో ఉన్న అయన విగ్రహానికి ఆర్ ఏ ఓ మునిస్వామి,మున్సిపల్ కమిషనర్ అరుల్ ప్రగాశం లు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ రఘునాయిగం, సీఐ షణ్ముగం, ఎస్సై కట్టా సుబ్బరాజు, కొల్లు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చింతా వెంకన్నకు అభినందన

ప్రజాశక్తి - యానాం

గోవాలో జాతీయ అథ్లెటిక్స్-2023 పోటీలకు పుదుచ్చేరి తరపున టెక్నికల్ (రిఫరీ) అఫీషియల్‌గా వ్యవహరించిన శారదా ఎయిడెడ్ హైస్కూల్ పిఇటి చింతా వెంకన్నను పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రతినిధి మల్లాడి కృష్ణారావు అభినందించారు. ఈ సందర్భంగా స్కూల్లో జరిగిన కార్యక్రమంలో నగదు బహుమతిని అందజేశారు.

దిశ యాప్‌పై అవగాహన

కాకినాడ : దిశ యాప్‌పై పోలీసులు మహిళలు, బాలికలు, యవతులకు అవగాహన కల్పించారు. ఎస్‌పి ఎస్.సతీష్‌కుమార్ స్వీయ పర్యవేక్షణలో దిశ యాప్ మొబైల్ అప్లికేషన్ డౌన్‌లోడ్ చేయించే కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది నిమగ్నమయ్యారు. కాకినాడ, పెద్దాపురం డివిజన్ల పోలీసు స్టేషన్ల పరిధిలోని ముఖ్య కూడళ్లు, విద్యా సంస్థలు, బస్టాప్‌లు, పబ్లిక్ పార్కులు, షాపింగ్ మాల్స్ తదితర ప్రదేశాల్లో ది ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

పోటీల ప్రారంభోత్సవ సభలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ దొరబాబు

రాష్ట్ర స్థాయి సాఫ్ట్ టెన్నిస్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-పిఠాపురం

ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు నిర్వహించే 67వ అంతర్ జిల్లాల రాష్ట్ర స్థాయి సాఫ్ట్ టెన్నిస్ పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. పట్టంలోని స్థానిక ఆర్‌ఆర్‌బిహెచ్‌ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఎల్‌ఎ పెండెం దొరబాబు జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రీడలతో పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. గెలుపోటములు సహజమని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలకు 11 జిల్లాల నుంచి 330 మంది క్రీడాకారులు హాజరయ్యారు. తొలి రోజు అండర్-17 బాలుర విభాగంలో పోటీలో నిర్వహించారు. విజయనగరం, కర్నూలు మ్యాచ్‌లో విజయనగరం జట్టు, తూర్పుగోదావరి, అనంతపురం జిల్లా మధ్య జరిగిన మ్యాచ్‌లో అనంతపురం జట్టు, గుంటూరు, నెల్లూరు మధ్య జరిగిన మ్యాచ్‌లో గుంటూరు జట్టు, శ్రీకాకుళం, కష్ణా జిల్లాల మధ్య జరిగిన మ్యాచ్‌లో శ్రీకాకుళం జట్లు విజేతలుగా నిలిచాయి. ఈ పోటీల్లో తూర్పు గోదావరి ఎస్‌జిఎఫ్ కార్యదర్శి బివివి.ప్రసాద్, ఆర్గనైజేషన్ కార్యదర్శి కె.మంగమ్మ, హెచ్‌ఎం వివివి.కష్ణ, లంక జార్జి, కె.నూకరాజు, రవి రాజు, జి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి తొత్తులుగా పోలీసులు

- ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు
- మళ్లీ అరెస్టు, స్టేషన్‌కు తరలింపు, తీవ్ర ఉద్రిక్తత...

ప్రజాశక్తి-మండపేట

పోలీసులు ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని మండపేట ఎంఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరరావు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో కేశవరంలోని కుర్రవాని మెట్ట క్వారీ తవ్వకాల వివాదం రోజురోజుకూ రాజుకుంటోంది. ఈ తవ్వకాలను పరిశీలించేందుకు వెళ్తున్న ఎంఎల్‌ఎను మూడు రోజులుగా పోలీసులు అడ్డుకుంటున్నారు. తాజాగా గురువారం ఆయన్ని మరోసారి పోలీసులు అరెస్టు చేసి టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఉదయం నుంచే ఎంఎల్‌ఎ నివాసానికి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. వీరిని పోలీసులు అక్కడ నుంచి పంపించేశారు. మధ్యాహ్నం ఉన్నట్టుండి ఎంఎల్‌ఎ ఇంటి నుంచి బయటకు వచ్చారు. కార్యకర్తలు భారీ సంఖ్యలో అక్కడ చేరుకోవడంతో వారందరితో కలిసి కేశవరం వెళ్లడానికి సిద్ధమయ్యారు. ఈ క్రమంలో పోలీసులు ఆయనను అడ్డుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇంటి నుంచి బయటకు వెళ్లే వీలు లేదంటూ హుకుం జారీ చేశారు. ఈ నేపథ్యంలో కార్యకర్తలు ప్రభుత్వానికి పోలీసులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఒక దశలో ఎంఎల్‌ఎను తరలిస్తున్న పోలీస్ జీప్‌నకు అడ్డంగా కూర్చుని నిరసన తెలిపారు. అనంతరం పోలీసులు ఆయన్ని మండపేట టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. కార్యకర్తలు పోలీసు వాహనం వెనకనే స్టేషన్‌కు చేరుకన్నారు. పోలీస్ స్టేషన్ ముందు పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. అరెస్టును నిరసిస్తూ ఎంఎల్‌ఎ వేగుళ్ల మాట్లాడారు. అక్రమ తవ్వకాల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. దీనిపై ఎంతవరకైనా పోరాటం చేస్తామన్నారు. ప్రతిపక్షాలను బూటు కాళ్ల కింద నలిపి తొక్కేయాలని చూడడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ప్రజలు కేశవరం క్వారీ అక్రమ రవాణాను గమనిస్తున్నారని, దీనికి మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎంఎల్ఎ వేగుళ్లను అరెస్టు చేస్తున్న పోలీసులు

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

సీతంపేట శాఖా గ్రంథాలయంలో ఈ నెల 14 నుంచి 20 వరకూ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నామని గ్రంథాలయం అధికారి ఎం.వీరలింగం తెలిపారు. 14న బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన, పుస్తక పఠనంపై అవగాహన, డ్రగ్స్ నియంత్రణపై అవగాహనా కార్యక్రమాలు ఉంటాయన్నారు. 16న గ్రంథాలయ ఉద్యమ కారుల సంస్మరణ సభ, 17న రచయితల సందేశాలు, సెమినార్లు, కవి సమ్మేళనం, 18న వక్తృత్వ, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు, 19న మహిళా దినోత్సవం, మహిళా సాధికారత, దిశ చట్టంపై అవగామన, 20న వారోత్సవాల ముగింపు సభ, ర్యాలీ ఉంటుందని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే వారు 9963594601, 9949488341 నెంబర్లను సంప్రదించాలని ఆయన తెలిపారు.

రాజకీయ, ఆర్థిక, సామాజిక చైతన్యంతోనే అభివృద్ధి

ప్రజాశక్తి-పెద్దాపురం

రాజకీయ, ఆర్థిక, సామాజిక చైతన్యం ద్వారానే శెట్టిబలిజల అభివృద్ధి చెందుతారని బిసి ఉద్యమ నాయకులు పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం జె.తిమ్మాపురంలో శెట్టిబలిజలతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ చదువుకునేలా ప్రోత్సహించాలన్నారు. సామాజిక చైతన్యంతోనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. వెనుకబడిన వర్గాల వారు సంఘటితంగా ఉన్నప్పుడే రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతారన్నారు. ఈ సదస్సులో శెట్టిబలిజ సంఘం మండల అధ్యక్షులు సిమ్మ గోవిందు, సంఘ కన్వీనర్ పెంకె వెంకటలక్ష్మి, యూత్ అధ్యక్షుడు అనసూరి శ్రీను, చెల్లుబోయిన గోవిందరాజు, బత్తిన సూరిబాబు, వాసంశెట్టి రాజేష్, కె.వెంకటరమణ, కొప్పిశెట్టి చంద్రమౌళి, శ్రీను, పింకే రామకృష్ణ, పోలవరపు వీరనాగేశ్వరరావు, కుక్కల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

సర్టిఫికెట్లు పడిపోయినవి

నా పేరు వాసంశెట్టి ఆనంద నాగేంద్ర పవన్, తండ్రి: రాంబాబు, అంబాజీపేట మండలం, గంగలకుర్రు, పెద గరువు, రామాలయం వద్ద, డోర్ నెం. 3-96 లో నివాసముంటున్నాను. ది. 2-11-2023వ తేదీన నా సర్టిఫికెట్లు జిరాక్సు తీయించుకొనేందుకు వెళుతుండగా పడిపోయినవి. దయచేసి దొరికినవారు ఈక్రింద అడ్రసుకు పంప కోరుచున్నాను.

వాసంశెట్టి ఆనంద నాగేంద్ర పవన్
తండ్రి: రాంబాబు
పెద గరువు, రామాలయం వద్ద,
గంగలకుర్రు, అంబాజీపేట మండలం
సెల్: 9573431792

అన్నదానమే మహాదానం : దవులూరి

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

ఆకలితో ఉన్నవారికి పట్టెడు అన్నం పెట్టడం కన్నా మించిన దానం లేదని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు, రాష్ట్ర బిసి అయ్యర్క కార్పొరేషన్ చైర్పర్సన్ ఆవాల రాజేశ్వరి అన్నారు. విజయదశమి ఉత్సవాల ముగింపులో భాగంగా సామర్లకోట పాత్రుల వీధిలో అమ్మవారి ఆలయం వద్ద జరిగిన అన్నదానాన్ని వారు ప్రారంభించారు. సుమారు 5వేల మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి ఆవాల లక్ష్మీనారాయణ, ఆలయ కమిటీ నాయకులు కమిటీ సభ్యులు పెదరెడ్ల కృష్ణ, బొడుగు ప్రసాద్, వెలిశెట్టి శివాజీ, కె.ఉమామహేశ్వరరావు, కె.రామకష్ణ, వి.త్రినాథ్, డి.రాజేష్ పాల్గొన్నారు.

గ్యాస్ కనెక్షన్లను సద్వినియోగం చేసుకోవాలి

పెదపూడి : గ్యాస్ కనెక్షన్లను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిటిసి సభ్యులు కర్రి వెంకట పద్మావతి, ఉప సర్పంచి మేడపాటి తాతారెడ్డి సూచించారు. జి.మామిడాడ శివారు లక్ష్మీనరసాపురంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకంలో 18 మందికి మంజూరైన గ్యాస్ కనక్షన్లను, స్టౌ, రెగ్యులేటర్లను వారు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెల్లరేషన్‌కార్డు కలిగిన కార్డుదారులకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇస్తారన్నారు. మహిళల పేరున వీటిని అందిస్తారాన్నరు. ఆధార్ కార్డు. తెల్ల రేషన్ కార్డు, బ్యాంక్ అకౌంట్, రెండు ఫోటోలతో దరఖాస్తు పూర్తి చేసి సచివాలయం కార్యదర్శి ద్వారా గ్యాస్ ఏజెన్సీకి అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కార్యదర్శి దుర్గాప్రసాద్, వైఎస్సార్‌సిపీ జిల్లా కమిటీ సభ్యుడు కర్రి వీర్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలపై హర్షం

అంబాజీపేట : జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు మంత్రివర్గం ఆమోదించడం హర్షణీయమని ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర నాయకులు వాతాడ నవీన్ రాజు అన్నారు. అంబాజీపేటలో రాష్ట్ర కోశాధికారి ఎం.శ్రీనివాస్ అధ్యక్షతన పి.గన్నవరం నియోజవర్గ స్థాయి యూనియన్ సమావేశం సోమవారం నిర్వహించారు. నియోజవర్గ అధ్యక్షునిగా డేగల ఏడుకొండలు, గౌరవాధ్యక్షునిగా ఏడిద వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా శృంగవరపు వెంకటరమణ, ఉపాధ్యక్షులుగా ముత్తాబత్తుల నీలకంఠం, మహిపాల నాగరాజు, బోయి రాంబాబు, ట్రెజరర్‌గా బడుగు వెంకటేష్, సహాయ కార్యదర్శులుగా కోన సత్తిబాబు, టి.రాజా, కార్యవర్గ సభ్యులుగా సుబ్రహ్మణ్యం, ధనరాజ్, ఎం.రాజా, యాండ్ర శ్రీను, జల్లి విక్టర్ కుమార్, విత్తనాల నాగ కిషోర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బంగార్రాజు, జె.రామ్‌ప్రసాద్, దొమ్మేటి సోమేష్, ఎస్.హరి. కె.సూరిబాబు, జె.డి.శ్రీనివాస్, బి.చిన్నారావు, జి.ఏడుకొండలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మండపేట : మండలంలోని ఏడిదలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ రామిశెట్టి శ్రీహరిబాబు, వైస్ ఎంపిపి పసుమర్తి నాగేశ్వరరావు, సీతానగరం సర్పంచ్ వరద చక్రవర్తి, ఎంపిటిసి అడ్డాల శ్రీదేవి రాజు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యం సొమ్ములు సకాలంలో రైతుల ఖాతాకు జమ అవుతాయన్నారు. పూర్తి పారదర్శకంగా కొనుగోలు కేంద్రాలు పని చేస్తాయని పేర్కొన్నారు. సిఎం జగన్ రైతు పక్షపాతి అని కొనియాడారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న వివిధ పథకాలు వివరించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పలివెల సుధాకర్ పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం జగనన్న కాలనీలో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు గురువారం శంకుస్థాపన చేశారు. ఎంపిటిసి శీలం భాస్కరరావు దంపతులు రక్షిత మంచి నీటి పథకానికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎంఎల్‌సి మాట్లాడుతూ మౌలిక సదుపాయాలు కల్పించి, జగనన్న కాలనీలను లేఅవుట్‌లను తలపించేలా అభివృద్ధి చేసిన ఘనత సిఎం జగన్‌కె దక్కుతుందన్నారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికీ సొంతింటి కలను సాకారం చేసిన జగనే మళ్లీ సిఎం అవ్వాలని ఎంఎల్‌సి తోట ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి దుర్గారావు, ఎంపిటిసిలు శీలం భాస్కరరావు, గొల్లపల్లి సోనియా, గ్రామ సర్పంచ్ సాకా శ్రీనివాస్, ఉప సర్పంచ్ బొక్కా రాంబాబు, వైసిపి మండల కన్వీనర్ శీలం గోవిందు, కట్టా మురళీకృష్ణ, అరదాని శ్రీదేవి, పెంటపాటి వెంకన్న బాబు, కె.శ్రీనివాస్, పీతల బంగారం పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ, రాజమహేంద్రవరం

ఆర్.ఓ.సి. నెం.770/2022-ఎ1 ది.04-11-2023

టెండరు కమ్ వేలం నోటీసు

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పరిధిలో గల ఈ దిగువ తెలిపిన మార్కెట్లుకు 2023-24 సంవత్సరమునకు స్వాధీనము చేసిన నాటి నుండి 31-03-2024 వరకు ఆశీలు వసూలు చేసుకొనే గుత్తహక్కు నిమిత్తం ది. 21-11-2023వ తేది మధ్యాహ్నం గం॥ 1.00 సీలు వేసిన టెండర్లు స్వీకరించబడును. సదరు టెండరు నగరపాలక సంస్థచే ప్రకటించబడిన గజిట్ నోటిఫికేషన్ నెం. 08/2023 లోని రేట్లు మరియు షరతులకు లోబడి దాఖలు చేయవలసియున్నది. టెండర్లు తెరువకుండానే టెండరుదారుల సమక్షమున అదేరోజు సాయంత్రం గం॥ 4.00 లకు కమిషనరు వారు కాని, వారిచే అనుమతి పొందిన అధికారి కాని వేలము నిర్వహించబడును. తదుపరి హాజరైన టెండరుదారుల సమక్షమున టెండర్లు తెరువబడును. గుత్తదారుడు వేయు టెండర్లు / పాట మొత్తమునకు ఛార్జీలు అదనము మరియు వాటి మొత్తముపై 18% జి.ఎస్.టి. అదనము.

వ. నెం.	మార్కెట్టు పేరు	ధరావత్తు రూ.	బ్యాంకు గ్యారంటీ రెండు సంవత్సరములకు (రూ.)
1	జాంపేట మార్కెట్టు	4,00,000	4,00,000
2	జలపుష్ప భవనము (హోల్‌సేల్ చేపల మార్కెట్టు)	50,000	50,000
3	క్వారీ మార్కెట్టు	35,000	35,000
4	ఎం.ఎ. మార్కెట్టు	1,00,000	1,00,000
5	అరటిపండ్ల మార్కెట్టు	5,00,000	5,00,000

ఆసక్తి గలవారు ది. 20-11-2023వ తేది సాయంత్రం గం॥ 4.00 ల లోపు నగరపాలక సంస్థ ట్రజరీలో రూ. 200/-లు చెల్లించిన రశీదు, ధరావత్తు సొమ్ము (కమిషనరు, నగరపాలక సంస్థ, రాజమహేంద్రవరం వారి పేరున) డిమాండ్ డ్రాఫ్ట్ మరియు నిర్దేశించిన సొమ్ముకు బ్యాంకు గ్యారంటీ సమర్పించి టెండరు షెడ్యూల్ పొందవచ్చును. ఏ కారణము తెలుపకయే టెండర్లు గాని, వేలము గాని వాయిదా వేయుటకు లేదా రద్దుపరచుటకు నగరపాలక సంస్థ కమిషనరు వారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరముల కొరకు కార్యాలయము పనిచేయు వేళలలో రెవెన్యూ ఆఫీసరు-1 గారిని సంప్రదించవచ్చును.

షరతులు:

1) వేలము నందు పాల్గొనదలచిన వారు తమ ఫొటో మరియు సంతకముతో కూడిన గుర్తింపు కార్డు అందచేసి వేలం నందు పాల్గొనవలెను. ఇతరులకు ఆథరైజేషన్ ఇచ్చుట అనివార్యమైనప్పుడు అట్టి ఆథరైజేషను నోటరీ అఫిడవిట్ ద్వారా (ఫొటో, పూర్తి చిరునామాతో సహా) సమర్పించవలెను. లేనిచో పాటదారులు మాత్రమే వేలములో పాల్గొనవలెను. ఇతరులు ఎవ్వరికీ అనుమతి లేదు.
2) టెండరు దాఖలు చేసిన వారు మాత్రమే వేలమునకు అనుమతించబడును.
3) వేలం ఖాయపరచిన తదుపరి గుత్తదారుడు 3 పోస్టుడేట్స్ చెక్కులు సమర్పించవలెను.
4) వేలం ఖాయపరిచిన 7 రోజులలో గుత్తదారుడు తమ స్వంత ఖర్చులతో లీజు కాలమునకు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ నందు రిజిస్ట్రేషన్ చేసుకొనవలెను. లేనిచో గుత్తేదారుని దరావత్తు జమచేసుకొని లీజు రద్దు చేయబడును.
5) పై షరతులకు లోబడి బ్యాంకు గ్యారంటీ, లీజుకాలము రిజిస్ట్రేషన్ మరియు 6 నెలల అడ్వాన్సు సమర్పించిన తరువాత మాత్రమే ఆశీలు వసూలు చేసుకొనుటకు అనుమతించబడును.
6) పాట మరియు ఛార్జీల మొత్తమునకు జి.ఎస్.టి. 18% అదనము (కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల నిబంధనల ప్రకారము)
7) గతములో పాడుకొని కోర్టు కేసులు ఉన్నవారు మరియు నగరపాలక సంస్థకు ఏవిధమైన బకాయిలు ఉన్నవారు పాటలో పాల్గొనుటకు అనర్హులు.

సం/- **కె.దినేష్‌కుమార్,** ఐ.ఎ.ఎస్.,
కమిషనరు, నగరపాలక సంస్థ, రాజమహేంద్రవరం